సహదేవ్ యాదవ్ శివాలయంలో ప్రత్యేక పూజలు

విశ్వంభర, మీర్‌పేట్ : సోమనాథ్ ఆలయం అనేకసార్లు ధ్వంసమై పునర్నిర్మించబడిన చరిత్ర కలిగిన పవిత్ర క్షేత్రం అని ముఖ్యంగా, స్వాతంత్ర్యానంతరం (1950లలో) భారతదేశ తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో, రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ప్రారంభోత్సవం చేయడంతో పునర్నిర్మాణం జరిగింది అని మాజీ కార్పొరేటర్ సహదేవ యాదవ్ అన్నారు. ఆలయ పునరనిర్మాణం జరిగి 75 సం. రాలు అవుతున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ దేశంలోని ప్రతీ శివాలయం లో పూజలు, అభిషేకాలు నిర్వహించవలసింది గా పిలుపునిచ్చారు. అందులో భాగంగానే ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ దశరథ లక్ష్మి, జిల్లా సెక్రటరీ ఉగాది మహేష్, జిల్లా ఓబీసీ మోర్చా వైస్ ప్రెసిడెంట్ తంగళ్ళ సుధీర్, డివిజన్ అధ్యక్షులు దుద్యాల యుగేంద్రనాథ్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ నాగరాజు, ప్రభు, వరుణ్ పాల్గొన్నారు.

శివానీ ఉమెన్స్ కాలేజ్‌లో ఘనంగా సంక్రాంతి వేడుకలు

విశ్వంభర, సరూర్ నగర్ : కొత్తపేటలోని శివానీ ఉమెన్స్ కాలేజ్ లో సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణం సంప్రదాయ శోభతో కళ కళలాడింది. విద్యార్థినులు రంగురంగుల సంప్రదాయ దుస్తులు ధరించి, బొమ్మల కొలువు, రంగవల్లులు (రంగోలి) కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ రకాల రంగవల్లులు అందరి మనసును ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డా. పి. రామ్ రెడ్డి,కరస్పాండెంట్ వేదిరే సుధర్శన్ రెడ్డి, ప్రిన్సిపాల్ పి. అనిత,డైరెక్టర్లు బిల్లా సుధర్శన్ రెడ్డి, ప్రేమ్నాథ్ రెడ్డి, సాంబశివరావు పాల్గొని విద్యార్థినులను అభినందించారు. సంక్రాంతి వంటి పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటం తోపాటు ఐక్యతను పెంపొందిస్తాయని వారు తెలిపారు. ఈ వేడుకల్లో అధ్యాపకులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కళాశాలలో నిర్వహించిన ఈ సంక్రాంతి సంబరాలు అందరిలో ఆనందం, ఉత్సాహాన్ని నింపాయి.

త్రయోదశ వార్షిక బ్రహ్మోత్సవాల కైంకర్యమును రూ. 50 వేలు అందజేత.

విశ్వంభర, సరూర్ నగర్ : మహేశ్వరం నియోజకవర్గం ఆర్కె పురం డివిజన్ పరిధిలోని టెలిఫోన్ కాలనీలోని జ్ఞాన సరస్వతీ దేవాలయ సముదాయము (శ్రీహంపి విరూపాక్ష విద్యారణ్య మహాసంస్థాన సంచాలిత) సోమవారం 19 నుండి 23 తేదీ వరకు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా స్వామి వార్లకు కైంకర్యమును రూ. 50000 ఆలయ కమిటీ సభ్యులకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అడగగానే మా దేవాలయ సముదాయానికి విరాళాన్ని అందజేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. వారు సేవా గుణానికి తర్కాణం, అమ్మవారి ఆశీస్సులతో వారు రాబోయే రోజులలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేసి, జీవితంలో ఉన్నత విజయాలను అందుకోవాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ సముదాయ కమిటీ ఛైర్మన్ ప్రభాకర్ రావు, వైస్ ఛైర్మన్ ఆనంద్ రావు, కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వసుంధర్, కోశాధికారి సాయి రాఘవేంద్ర, ఆర్గనైజింగ్ సెక్రటరీ కిరణ్ కుమార్, దేవాలయ కమిటీ సభ్యులు కోబేశ్వర్ రావు, కాలనీ వాసులు రాజు, రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుల్లెంల గ్రామంలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

విశ్వంభర, పుల్లెలం : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు చండూర్ మండలం పుల్లెంల గ్రామానికి చెందిన లబ్ధిదారులు బొబ్బలి మురళి మనోహర్ రెడ్డి 60,000,బోయపల్లి సునీత 52,000,పిన్నింటి యాదగిరి రెడ్డి,48,000,పోలె లచ్చమ్మ 33,500,బద్దుల యాదగిరి 24,000,చెరుకు రాములమ్మ 18,000,పాలాది అంజయ్య 14,500 రూపాయల చెక్కులను పుల్లెంల కాంగ్రెస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ,సర్పంచ్ ముక్కముల వెంకన్న యాదవ్, గ్రామశాఖ అధ్యక్షులు వడ్డగోని చంద్రశేఖర్ గౌడ్ గారి చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు సీత యాదయ్య, వడ్డగోని రాఘవేందర్, కాంగ్రెస్ మండల నాయకులు మందడి శంకర్ రెడ్డి, బొబ్బలి శ్రీనివాస్ రెడ్డి, గండు వెంకట్ గౌడ్, పాలకూరి శ్రీనివాస్, ఇరిగి వెంకన్న, గండు కేశవులు, పోలె చంద్రయ్య, పాలకూరి దయానంద్ గ్రామస్థులు కాటగోని యాదయ్య, సొనగోని సత్తయ్య, చెరుకు రాములు, బోయపల్లి సుధాకర్, బోయపల్లి శ్రవణ్ పాల్గొన్నారు.

శాసనసభలో బిఆర్ఎస్ ఎల్ పి గా నియమితులైన మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి కి శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపిన మహేశ్వరం నియోజకవర్గ మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆర్కెపురం డివిజన్ మహిళా అధ్యక్షురాలు లిక్కీ ఊర్మిల రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

(విశ్వంభర, ఎల్బీనగర్)

గ్లోబల్ 'ఇన్నోవేషన్ క్యాపిటల్'గా తెలంగాణ

- గేమ్ ఛేంజర్‌గా తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్, ఏఐ యూనివర్సిటీ
- టెక్నాలజీ" డిగ్రీలకే పరిమితం కావొద్దు... దేశ సేవ, ఆత్మ నిర్భరతకు ఉపయోగపడాలి
- బిట్స్ అల్యూమ్ని అసోసియేషన్ గ్లోబల్ మీట్ లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

విశ్వంభర, హైదరాబాద్ : తెలంగాణను గ్లోబల్ 'ఇన్నోవేషన్ క్యాపిటల్'గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. టెక్నాలజీ కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా, దేశ సేవకు, ఆత్మ నిర్భరతకు ఉపయోగపడాలన్నారు. శనివారం బిట్స్ పిలానీహైదరాబాద్ క్యాంపస్‌లో నిర్వహించిన 'బిట్స్ అల్యూమ్ని అసోసియేషన్ గ్లోబల్ మీట్ 2026'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... ఇతర దేశాలు ప్రైవేట్ గుత్తాధిపత్యాన్ని ప్రోత్సహిస్తే, భారత్ మాత్రం ఆధార్, యూపీఐ వంటి 'డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్' ద్వారా ప్రపంచానికి దిక్సూచిగా నిలిచిందన్నారు. దేశంలోనే తొలిసారిగా అందుబాటులోకి తీసుకొచ్చిన ఏఐ ఆధారిత 'తెలంగాణ డేటా ఎక్స్ ఛేంజ్' పరిశోధనలకు గొప్ప ఊతమిస్తోందన్నారు. త్వరలో ప్రారంభించబోయే 'తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్', 'ఏఐ యూనివర్సిటీ'లు గేమ్ ఛేంజర్‌గా మారి ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలుస్తాయన్నారు. ప్రస్తుత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో 'ఇంటెలిజెన్స్' కంటే 'కోఆర్డినేషన్' అత్యంత ఖరీదైనదిగా మారిందన్నారు. ఏఐ వినియోగంలో డేటా ప్రైవసీ, ఎథిక్స్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగా ఆర్ అండ్ డీపై దృష్టి సారించాలని టెక్ కంపెనీలను కోరారు. ఒకప్పుడు స్కేల్, స్పీడ్, వాల్యూయేషన్ ప్రాతిపదికన కంపెనీల సక్సెస్ నిర్ణయించబడేదని.. ఇప్పుడు ఆర్కిటెక్చర్, డేటా ఓనర్ షిప్, డెసిషన్ స్పీడ్, నమ్మకంపైనే వాటి మనుగడ ఆధారపడి ఉందన్నారు. రాబోయే రోజుల్లో కేవలం కోడింగ్ తెలిసిన వారి కంటే, సమస్య మూలాలను గుర్తించి పరిష్కరించగల 'క్రియేటివ్ థింకర్స్'కే జాబ్ మార్కెట్‌లో డిమాండ్ ఉంటుందన్నారు. 'ఏఐ' ఫలితాలు కేవలం నగరాలకే పరిమితం కాకూడదని, వ్యవసాయం, విద్య, వైద్య రంగాల్లోని గ్రామీణ సమస్యలకు పరిష్కారం చూపేలా పరిశోధనలు జరగాలన్నారు. అప్పుడే టెక్నాలజీ ఫలాలు సామాన్యులకు కూడా అందుతాయన్నారు. 'తెలంగాణ రైజింగ్'లో భాగస్వామ్యం కావాలని బిట్స్ పిలానీ పూర్వ విద్యార్థులను, యాజమాన్యాన్ని మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. ఏఐ, ఇన్నోవేషన్, అకడమిక్ రీసెర్చ్ వంటి అంశాల్లో బిట్స్ పిలానీతో కలిసి పని చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో బిట్స్ అలుమ్ని అసోసియేషన్ ఛైర్ పర్సన్ ప్రేమ్ జైన్, మ్యాప్ మై ఇండియా ఫౌండర్ అండ్ ఛైర్మన్ రాకేష్ వర్మ, బీజీఎం 2026 ఛైర్ పర్సన్ అనిత తదితరులు పాల్గొన్నారు.

ఎకరూప పన్నులు అమలు చేయండి

- శివారు మున్సిపాలిటీలకు ఉచిత 20 వేల లీటర్ల మంచినీరు ఎప్పుడు ఇస్తారు?
- మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి

విశ్వంభర, ఎల్బీనగర్ : ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచితంగా డివిజనులను విభజించి చేతులు దులుపుకున్నారని, కాలనీల విభజన అస్తవ్యస్తంగా జరిగిందని , కొత్త గా ఏర్పాటైన డివిజన్లో ఏకరూప పన్నుల విధానాన్ని అమలు చేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. ఆర్.కె.పురం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ అధ్యక్షతన గ్రీన్ హిల్స్ కాలనీలోని పార్టీ కార్యాలయంలో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశానికి సబిత ఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. డివిజన్ల విభజన చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం శివారు ప్రాంతాల కాలనీవాసులకు ఉచిత మంచినీరు ఎప్పుడు అందిస్తారని అన్నారు. ఉద్యమ కారులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తాను అని స్వార్థం కోసం కేసీఆర్ ఎప్పుడూ పనిచేయాలేదు అని అన్నారు. కేసీఆర్ ను అవమానించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూన్నారని, దానికి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. డివిజన్ల విభజన సరిగా లేదని, ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా బిఆర్ఎస్ గెలుపును కేసీఆర్ కు కానుకగా ఇవ్వాలని అన్నారు. ఎన్టీఆర్ నగర్ డివిజన్ ఏర్పాటు పట్ల తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఇద్దరూ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నారని డివిజన్ల విభజనలో కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తుందన్నారు. పన్నులు ఒకే విధంగా ఉండాలని అన్నారు. 20 వేల లీటర్ల నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అబద్ధాలు చెప్పాను ఇచ్చిన మాట అమలు చేస్తాఅని, ఏమైనా బిఆర్ఎస్ గెలుపుతోనే కాంగ్రెస్ కు జవాబు చెప్పాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో మన ప్రభుత్వం వస్తుందని ధీమా వక్యం చేశారు. మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ మాట్లాడుతూ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసే కాంగ్రెస్, బిజెపి ఇద్దరు శత్రువులను తరిమికొట్టాలన్నారు. ఎక్కువ మంది ఉద్యమకారులు ఉన్న డివిజన్ లో పార్టీ బలంగా ఉందన్నారు. అందరు కలిసి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, టికెట్ ఎవరికీ వచ్చిన పని చేసి బిఆర్ఎస్ జండా ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ అయాచితం శ్రీధర్, మాజీ ఎంపీపీ జిల్లెల కృష్ణారెడ్డి,మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి, ఊర్మిళారెడ్డి, రామాచారి, గొడుగు శ్రీనివాస్, కంచర్ల శేఖర్, కొంద్రు శ్రీనివాస్, సాజీద్, రామ్ నరసింహగౌడ్, ఎన్. శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఎండి. జాహీద్, శ్యామ్ గుప్తా, బాలు ,ఇస్మాయిల్, జగన్, యుగంధర్ శర్మ, చిట్టెడి పుష్పలత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతి హిల్స్ డివిజన్ జనరల్ అయితే బరిలో ఉంటా

ప్రజలకు చేసిన సేవే నన్ను గెలిపిస్తాయి : రామిడి నర్సిరెడ్డి

విశ్వంభర, మీర్‌పేట్ : రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో జనరల్ అయితే మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి ఆశీర్వాదంతో ప్రశాంతి హిల్స్ డివిజన్ నుండి బిఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో ఉంటానని ప్రశాంతి హిల్స్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాముడి నర్సిరెడ్డి పేర్కొన్నారు. ఆయన విశ్వంభర దినపత్రికతో మాట్లాడుతూ.. ప్రశాంతి హిల్స్ డివిజన్ లోని ప్రతి కాలనీ సమస్యపై పూర్తి అవగాహన ఉన్నదని, అన్నిటికంటే ముఖ్యంగా ప్రజలకు సేవ చేసే తత్వం తనలో ఉందని అన్నారు. గతంలో కూడా కాలనీలలో ఏ చిన్న సమస్య వచ్చినా సబిత ఇంద్రా రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడం జరిగిందని తెలిపారు..ఎంతోమంది పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ , కాలనీ సమస్యలు , మంచినీటి సమస్యలు పరిష్కరించడం జరిగిందని అన్నారు . పార్టీ టికెట్ ఇచ్చి ప్రజలు ఆశీర్వదిస్తే తప్పకుండా గెలిచి ప్రజా సేవ చేస్తానని అన్నారు.

జాబ్ క్యాలెండర్ అమలు చేయాలని నిరుద్యోగుల నిరసన

విశ్వంభర, ఎల్బీనగర్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి సంవత్సరంలోనే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి అమలు చేస్తామని అధికారంలోకి రాగానే నిరుద్యోగులను మోసం చేశారని నిరుద్యోగులు ఆరోపించారు.జాబ్ క్యాలెండర్ అమలు చేయాలని మలక్ పేట దిల్ సుఖ్ నగర్ రోడ్ పై నిరసన వ్యక్తం చేస్తు బైఠాయించారు.పోలీసులు నచ్చచెప్పడంతో ఆందోళన విరమించారు.కాంగ్రెస్ మంత్రులు శ్రీధర్ బాబు ఇప్పటికే 70వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పడం విడ్డూరంగా ఉందని, మీ గవర్నమెంట్ నోటిఫికేషన్ వేయకుండా జాబ్ లు ఎట్లా ఇచ్చింది. గత ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలను కాంగ్రెస్ ఖాతాలో వేసుకుని గప్పాలు కొడుతోందన్నారు.

శ్మశానవాటిక స్థల కేటాయింపును వ్యతిరేకిస్తూ శాంతియుత ధర్నా

విశ్వంభర, ఎర్రగడ్డ : హైదరాబాదు ఎర్రగడ్డ అశోకమార్గ్‌లోని బ్రిగేడ్ సిటాడెల్, కల్పతరు, వాసవి బృందావన్, జనప్రియ గేటెడ్ కమ్యూనిటీల నివాసులు ఉమ్మడి కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో శాంతియుత ధర్నా నిర్వహించారు. నివాసాల మధ్య కోహినూర్ పరిశ్రమకు చెందిన ప్రైవేటు స్థలంలో శ్మశానవాటికకు స్థల కేటాయింపునకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను వారు తీవ్రంగా వ్యతిరేకించారు. మహిళలు, పిల్లలతో సహా అన్ని కమ్యూనిటీల నివాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్థలాన్ని చేరుకునేందుకు పోలీసులు అనుమతి ఇవ్వకపోగా, భారీ బలగాలతో ధర్నా నిర్వహణకే పరిమిత అనుమతి ఇచ్చారు. రోడ్డుపై నడవడానికి కూడా అనుమతులు అవసరమా అంటూ ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రశాంత జీవనానికి పేరుగాంచిన ప్రాంతంలో ఇళ్లు కొనుగోలు చేసి ఉంటే ఇలాంటి ఆకస్మిక నిర్ణయాలు తమ జీవనంపై ప్రభావం చూపుతున్నాయని వాపోయారు. ఒక వర్గాన్ని మాత్రమే ఆకట్టుకునేందుకు ప్రజల జీవితాలతో ఆడుకోవడం సమంజసమా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ ధర్నాలో ఉమ్మడి కార్యాచరణ సమితి కన్వీనర్లు శ్యాం ప్రసాద్, వెంకటేశ్వర్లు, హనుమంత్ నాయుడు, విష్ణు వర్ధన్, రమేష్ బాబు పాల్గొన్నారు. భారతీయ జనతా పార్టీ నాయకుడు లంకల దీపక్ రెడ్డి సంఘీభావం తెలిపారు. నివాసులు ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రికి వినతి పత్రంపై సంతకాలు చేసి తమ నిరసనను తెలియజేశారు.

స్లేట్ – ది స్కూల్ సిల్వర్ జూబ్లీ వార్షికోత్సవ వేడుకలు

విశ్వంభర, నాంపల్లి : లలితకళా తోరణం, పబ్లిక్ గార్డెన్స్‌లో స్లేట్ - ది స్కూల్ సిల్వర్ జూబ్లీ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు విద్య, విలువలు, జీవన నైపుణ్యాలపై రూపొందించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. డిజిటల్ యుగంలో నేర్చుకోవడం, వాస్తవ జీవితం మధ్య సమతుల్యత అంశాలపై చేసిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో స్లేట్ చైర్మన్ వాసిరెడ్డి అమర్‌నాథ్ విద్యార్థులను అభినందించారు.

ఘనంగా వనస్థలిపురం జాతిరత్న పురస్కారాలు

వనస్థలిపురం భక్త సమాజం - గద్దె విజయ్ నేత సంయుక్తంగా ప్రధానం

విశ్వంభర, వనస్థలిపురం : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వనస్థలిపురంలోని సచివాలయ నగర్ శ్రీ కన్వెన్షన్ హాల్ లో యువ నేత బి.ఎన్.రెడ్డి డివిజన్ టిడిపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ గద్దె విజయ్ నేత సారధ్యంలో వనస్థలిపురం భక్త సమాజం నిర్వహించిన వనస్థలి జాతి రత్న పురస్కార మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్దలను గౌరవించి సన్మానించారు. యువకులను ఆటల ద్వారా ప్రోత్సహించి బహుమతిలిచ్చి రాబోవు తరాన్ని సంప్రదాయ కళలలో నైపుణ్యాన్ని పెంచడం కోసం సంప్రదాయ కూచిపూడి నృత్యాలతో ఈ కార్యక్రమం పెద్దతరం, యువతరం, నవతరం కలసి మూడు తరాల సమన్వయంగా సాగింది. ముందుగా ముప్వ బాబూరావు భక్తి పాటలతో కార్యక్రమం ప్రారంభమై తదుపరి సందేశాత్మకమైన షార్ట్ ఫిలిమ్స్ ప్రజెంటేషన్ జరిపి, చిన్నారులుచే కూచిపూడి నృత్యం ప్రదర్శనలు ప్రేక్షకులను, సన్మాన గ్రహీతలను అతిథులను అలరించాయి. తదుపరి వ్యాఖ్యాతగా వ్యవహరించిన వి సూర్యప్రకాష్ వనస్థలిపురం భక్త సమాజం తరపున, విజయనేత ను వేదిక మీద ఆహ్వానించి గౌరవ అతిథులను అందరిని పేరుపేరునా వేదిక మీదకు ఆహ్వానించి 18 మందిని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులకు పురస్కార గ్రహీతలను గౌరవ అతిథుల చేతుల మీదుగా ఘనంగా సన్మానించి వారికి వనస్థలి జాతి రత్నాలుగా బిరుదు ప్రధానం చేసి సత్కరించడం జరిగింది. యువకులచే ఆటలాడించి విజేత లైన ఈ కార్యక్రమంలో వారికి ప్రథమ, ద్వితీయ , తృతీయ బహుమతులను అందజేశారు. పురస్కార గ్రహీతలకు, బహుమతి గ్రహీతలకు, గౌరవ అతిథులకు వేద పండితుల చేత ఆశీర్వచనం చేసి , రాబోవు సంక్రాంతి ఆనందంగా ఉత్తరాన పుణ్యకాలంలో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేద పండితులు ఆశీర్వదిస్తూ కార్యక్రమం అధ్యంతం జనాకర్షణగా ఆధ్యాత్మికంగా సాగింది. ఈ కార్యక్రమానికి కె లక్ష్మీయ్య, పింగళి సాంబశివరావు , సిహెచ్ మంగపతి రావు , జిని శ్రీలత , ఎంపీ ఎన్ వర్ధన్ , ఎం సత్యనారాయణ , విపికే బసవయ్య , పి గోపాల్ రెడ్డి , గద్దె విజయనేత , గౌరవ అతిథులుగా, అతిథులుగా పాల్గొని, వీరి చేతులు మీదుగా వనస్థలి జాతి రత్న పురస్కారాలు పొందినవారు డాక్టర్ పి.టి. జీవి రంగాచార్యులు, రుక్మిణి నాగేశ్వరరావు , పర్వత వర్ధని, జడ్జి కృష్ణమూర్తి, ఎం ఎస్ కే ప్రభు, బీడీఎల్ సత్యనారాయణ, నూకల ప్రభాకర్ శర్మ, పీవీకే సోమయాజులు , పి కృష్ణది శేషు, వేముల జయరాం, ఈమని కృష్ణారావు, వెంకటకృష్ణారెడ్డి, మల్లేష్ యాదవ్ బెల్లి , వీరందరినీ గౌరవ అతిథులు ఘనంగా మెమెంటోళ్ళతో దండలతో శాలువాలతో సత్కరించి వనస్థలి జాతి రత్న పురస్కారాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సచివాలయ నగర్ సభ్యులు ఎన్జీవోస్ కాలనీ సభ్యులు వివిధ కాలనీ సభ్యులందరూ వనస్థలిపురం సంఘాల తరపున ప్రతినిధులుగా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు విజయ నేతను అందరూ అభినందించి వనస్థలిపురం భక్త సమాజం మరింత మంచి ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాలు నిర్వహించాలని వక్త లందరూ ప్రసంగిస్తూ ఇంతమంది పెద్దల్ని సన్మానించి సత్కరించే కార్యక్రమం వనస్థలిపురంలో ఇంత పెద్దగా జరగడం ఇదే మొదటిదని అందరూ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన అందరికీ, వచ్చిన వారందరికీ, గౌరవ అతిథులకు, పురస్కార గ్రహీతలకు, వార్తాపత్రిక ప్రతినిధులకు, ఎలక్ట్రానిక్ మీడియా వారికి అందరికీ వనస్థలిపురం భక్త సమాజం తరపున సి హెచ్ వి ఆర్ కె మూర్తి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన గద్దె విజయనేత దంపతులను సన్మానించారు.